# కమోడిటిస్ మరియు డెరివిటీస్ మార్కెట్
# తరచూ అడుగు ప్రశ్నలు


| | | పేజీలు |
|---|---|---|
| 1. | కమోడిటి డెరివిటీస్ మార్కెట్ సంగ్రహము | 1-13 |
| 2. | రిస్క్ మేనేజ్ మెంట్ | 13-19 |
| 3. | ఎమ్‌సిఎక్స్ ట్రేడర్స్ వర్క్ స్టేషన్ | 19-29 |
| 4. | ఆప్షన్స్ | 30-32 |
| 5. | ఇంటర్నేషనల్ కమోడిటి ఎక్స్ఛేంజీలు | -33 |



ఈ కార్యక్రమ నిర్వాహకులు

**రైతు సంఘాల సమాఖ్య**

ప్లాట్ నెం. 209, విజయా టవర్స్, శాంతినగర్,

హైదరాబాద్-500 028.

ఫోన్ : **91-40-23319643**, ఫాక్స్ : **040-23378046**


## సమాఖ్య కార్యవర్గ సభ్యులు

| పేరు | జిల్లా | సెల్. నెం. |
|---|---|---|
| శ్రీ పి.చెంగల్ రెడ్డి | హైదరాబాద్ | 9849512600 |
| శ్రీ మంద బలరామ రెడ్డి | మెదక్ | 9866399701 |
| శ్రీ కొత్తా సోమశేఖర రావు | నిజామాబాద్ | 9848484784 |
| శ్రీ వెంకటేశ్ యాదవ్ | కడప | 9866399704 |
| శ్రీ గద్దె శేషగిరిరావు | పశ్చిమగోదావరి | 9440446282 |
| శ్రీ వి రామచంద్రరాజు | పశ్చిమగోదావరి | 9849984878 |
| శ్రీ ఎన్. ప్రదీప్ కుమార్ రెడ్డి | హైదరాబాద్ | 9866399707 |
| శ్రీ డి. రామకృష్ణారెడ్డి | హైదరాబాద్ | 9866637281 |
| శ్రీ మాంగాటి గోపాలరెడ్డి | తిరుపతి | 9849093951 |
| శ్రీమతి కె. సుమలత | తిరుపతి | 95877224047 |
| శ్రీమతి ఎ. బుచ్చమ్మ | మెదక్ | 9985982664 |
| శ్రీమతి సౌజన్య | మహబూబ్‌నగర్ | 9866277623 |
| డా॥ పద్మావతి | నెల్లూరు | 9866277623 |
| శ్రీ ఎమ్.సీతారామస్వామి | పశ్చిమగోదావరి | 9866399710 |
| శ్రీ పి.శ్రీనివాసరెడ్డి | వరంగల్ | 9440285268 |
| శ్రీ శివరామ ప్రసాద్ | గుంటూరు | 9440220316 |
| శ్రీ కె. కేశవరెడ్డి | చిత్తూరు | 9440680884 |
| శ్రీ వై.నాగేంద్రనాథ్ | కృష్ణా | 9848049954 |
| శ్రీ. కె.ప్రవీణ్ రెడ్డి | కరీంనగర్ | 9848049954 |
| శ్రీ శరత్ చంద్రారెడ్డి | అనంతపూర్ | 9440485855 |
| శ్రీ సూర్యనారనాయణ రాజు | పశ్చిమగోదావరి | 9440539757 |
| శ్రీ మహ్మద్ జమీల్ | రంగారెడ్డి | 9848439906 |
| శ్రీ విక్రమ్ రెడ్డి | నల్గొండ | 9440441863 |

## సమాఖ్య సలహాదారులు

| క్ర.సం. | పేరు | సెల్ నెం. |
|---|---|---|
| 1. | ప్రొ॥ ఓ.ఎస్.రెడ్డి | 9866172709 |
| 2. | శ్రీ పి.వి. సుబ్బయ్య చౌదరి | 9866318309 |
| 3. | శ్రీ ఎన్.విజయకుమార్ | 9866399708 |
| 4. | శ్రీ రఘునాధరావు (సీనియర్ అగ్రికల్చర్ సైంటిస్ట్) | 9849510874 |
| 5. | శ్రీ కె.ఎమ్.వరప్రసాద్ రెడ్డి (అగ్రికల్చర్ సైంటిస్ట్) | 9866019557 |

# ఉపోద్ఘాతం

**1. సమాఖ్య ఆశయాలు :**

గ్రామీణ, పట్టణ సమాజాల మధ్య అంతరం పెరగకుండా రైతు సంఘాల సమాఖ్య శక్తివంతమైన ఉమ్మడి కార్యక్రమాన్ని చేపట్టింది. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా రైతాంగాన్ని సమీకరించి వారిని మహత్తరమైన శక్తిగా రూపొందించడం, తద్వారా, రైతు, కూలీల జీవన ప్రమాణాలను పెంచటమే ఈ సమాఖ్య ఆశయం.

**2. రైతుల దయనీయ స్థితి :**

దేశానికి వెన్నెముకగా, రైతే రాజుగా గుర్తింపు పొందిన రైతాంగం ప్రస్తుతం దీనస్థితిలో ఉంది. అందరికీ అన్నం పెట్టే స్థితి మంచి అప్పులు, అవమానాల భారం మోయలేక ఆత్మహత్యలు చేసుకునే స్ధాయికి దిగజారుతుంది. హరితవిప్లవం వల్ల వ్యవసాయోత్పత్తులు పెరిగినా, రైతులు ఆర్ధికంగా చికితిపోయారు. సామాజిక శ్రేయస్సుకు రైతులు త్యాగాలు చేయాలంటూ వారి వెన్నెముకను విరిచేసారు. గత 60 సంవత్సరాలుగా ప్రభుత్వాలు దీర్ఘకాలిక ప్రయోజనాలిచ్చే సేద్యపు నీటి ప్రాజెక్టులలో పెట్టుబడులు క్రమంగా తగ్గించివేసి, సంఘటిత వర్గాలకు జీతభత్యాయలను పెంచడంలో సరిపెట్టుకున్నాయి. వ్యవసాయోత్పత్తులు అందుబాటు ధరల్లో ఉంచాలన్న లక్ష్యంతో, రైతాంగానికి గిట్టుబాటు, లాభసాటి ధర వస్తున్నదా, లేదా అని ఎవరూ పట్టించుకోవడంలేదు.

**3. రైతులను దెబ్బతీస్తున్న ప్రభుత్వ విధానాలు :**

ప్రభుత్వ ఆర్ధిక విధానాలవల్ల రైతాంగం, గ్రామీణ ప్రజానీకం తమ ఉనికిని కోల్పోతున్నారు. గ్లోబలైజేషన్, మరియు ఆర్ధిక సంస్కరణల పేరుతో యూజర్ చార్జీలను ప్రవేశపెట్టి రైతులపై అదనపు భారం మోపుతున్నారు. అమెరికా, యూరప్ దేశాలలో వ్యవసాయోత్పత్తులు మార్కెట్‌కు వచ్చినపుడు రైతులకు లభించే సబ్సిడీ గురించి భారత ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మార్కెట్ యార్డులలో దళారులు, ప్రభుత్వ సిబ్బంది చేసే దోపిడీలకు అడ్డుకట్ట వేయడం లేదు. విద్యుత్, విత్తనాలు, ఎరువులు, డీజిల్ ధరలు పెరిగి మార్కెట్ పద్మవ్యూహంలో దిక్కు తోచకుండా ఉన్న రైతన్నలను అగ్రదేశాలకు చెందిన ధనిక రైతులతో పోటీ పడాల్సిందిగా నాయకులు ఉద్భోదిస్తున్నారు. బడ్జెట్ కేటాయింపులు తగ్గి, మౌళిక సౌకర్యాలు లేని రైతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకుండా పోటీలో నిలబడగలరా? బ్రతుకుదెరువు లేక వలసపోయే మన రైతులు ఆత్మహత్యలకు పాల్పడే మన రైతులు ఈ అంతర్జాతీయ పోటీలో నెగ్గుకు రాగలరా?



**4. రైతుల కర్తవ్యం :**

ఇటువంటి నేపథ్యంలో రైతాంగం సమైక్యం కావాల్సిన అవసరం ఇదివరకటికంటే ఇపుడు బాగా పెరిగింది. ప్రభుత్వ ఆలోచన, కార్యాచరణ మార్చాలంటే ఒక స్వతంత్ర రైతు సంఘం అవసరం. రైతు సంఘాల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ ఈ పాత్రను విజయవంతంగా నిర్వహించడానికి నడుం కట్టింది. ఈ సమాఖ్య భావసారూప్యత కలిగిన రైతుసంఘాల వేదిక. గ్రామీణాభివృద్ధికి పరిశోధనా కార్యకలాపాలను నిర్వహిస్తూ, కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడం సమాఖ్య లక్ష్యం. వ్యవసాయం లాభసాటి కార్యకలాపంగా మార్చి, రైతులకు సామాజిక ప్రతిష్ఠ తిరిగి తీసుకురావడానికి సమాఖ్య కృషి చేస్తుంది. రైతలు వివిధ రాజకీయ పార్టీలకు కార్యకర్తలుగా నమోదై తమ కుటుంబ అభివృద్ధిని, ప్రయోజనాలను మర్చిపోయారు. రైతాంగం అవసరాల కోసం స్పందించకుండా గొంతు విప్పకుండా రాజకీయ పార్టీల జెండాలను మోసే కార్యకర్తలుగా మిగిలిపోయినంత కాలం రైతులకు సొంత వ్యక్తిత్వం, గుర్తింపు రాదు. రైతుల జీవన ప్రమాణాలు పెరిగినప్పుడే ఆర్ధికాభివృద్ధి రేటు పెరుగుతుందన్న అవగాహన సమాజంలోని అన్ని వర్గాలలోనూ కల్పించడానికి సమాఖ్య కృషి చేస్తుంది.

**5. మౌళిక సౌకర్యాల రూపకల్పన :**

గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించాలంటే గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సౌకర్యాలను విరివిగా కల్పించాలి. గ్రామలలో చేతివృత్తులన్నీ సర్వనాశనం కావడం వల్ల అత్యధిక పరిస్థితులు ఏర్పడ్డాయి. వీరికి ఫలప్రదమైన ఉపాధి లభింపజేయాలంటే పెట్టుబడులను సమీకరించి, కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి, గ్రామ ప్రాంతాలను శక్తివంతం చేయాలి. ప్రైవేటు పెట్టుబడుల ద్వారా ఈ రంగంలో నూతన జవసత్వాలు సాధ్యమేనని సమాఖ్య విశ్వసిస్తున్నది. గ్రామీణుల ఆర్ధిక పునర్వికాసానికి ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల మధ్య సమాఖ్య సంధాన కర్తగా కూడా వ్యవహరిస్తుంది. రైతుల కోసం అధునాతన సమాచార, సాంకేతిక పరిజ్ఞానం, బయోటెక్నాలజీ అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తుంది.

**6. సమాఖ్య నమూనా :**

గ్రామాలు, మండలాలు, జిల్లాలు, రాష్ట్రాలు, చివరకు యావత్ దేశం ఒకే త్రాటిపై తీసుకురావడానికి సమాఖ్య స్వతంత్ర సంస్థగా ఏర్పడింది. వ్యవసాయరంగ అభివృద్ధి, అధునాతన పోకడలు అనుసరించడంలో క్రియాశీలకంగా పాల్గొనడానికి రైతాంగానికి

స్ఫూర్తినిస్తున్నది. పారిశ్రామిక రంగం, వ్యవసాయరంగం మధ్య అనుబంధం బలపడడానికి, రైతుల ప్రయోజనాలను కాపాడడానికి సమాఖ్య దోహదకారి అవుతుంది. ఆర్థిక స్వేచ్ఛ సాధించడానికి రైతాంగానికి ఆర్థిక మద్దతు, సరైన విధానాలు అవలంభించడానికి తోడ్పడుతుంది. వ్యవసాయరంగాన్ని భారతీయ ఆర్థిక వ్యవస్థ, సమాజంలో కీలకపాత్ర వహించేలా చూసి ఆదాయ మార్గంలో తీసుకెళ్ళడానికి కృషి చేస్తోంది.

**7. సమాఖ్య అమలు చేసే కార్యక్రమాలు :**

- స్వల్ప, దీర్ఘకాలిక కార్యక్రమాలను విస్తరించడంలో భాగంగా గ్రామ, జిల్లా, రాష్ట్ర, దేశస్థాయి రైతు సమాఖ్యల ఏర్పాటు.
- రైతులను పంటలవారి సంస్థల ద్వారా కార్యక్రమాల రూపకల్పన.
- వివిధ స్థాయిలలో ఆఫీసులు ఏర్పాటు చేసి సలహాలు సూచనలు ఇవ్వడం.
- వ్యవసాయ విశ్వవిద్యాలయం తదితర సంస్థలు, వ్యక్తుల సహకారంతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించడం.
- వ్యవసాయ-సాంకేతిక వ్యాపార సమాచార కేంద్ర ఏర్పాటు ద్వారా సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించడం, అన్ని గ్రామాల రైతులకు తెలియజేయడం.
- రైతుల సహకార సంస్థలు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతి కేంద్రాలు, గ్రామీణ సాంకేతిక పరిజ్ఞాన పార్కులు వంటివి ఏర్పాటు చేయడానికి సహాయకారిగా ఉండటం.
- ఎగుమతి దార్లు, పరిశ్రమల సహకారంతో, భాగస్వామ్య కార్యక్రమాలు చేపట్టటం.
- అంతర్జాతీయ రైతు సంఘాలతో అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టటం.

సమాఖ్య కార్యక్రమాల వివరాలు, సభ్యత్వం కొరకు ఈ క్రింద పేర్కొన్న వారిని, మీ జిల్లాలో ఉన్న కార్యవర్గ సభ్యులను, లేదా కో ఆర్డినేటర్స్‌ను సంప్రదించండి

**మందా బలరామరెడ్డి, అధ్యక్షులు**
**రైతు సంఘాల సమాఖ్య**



**కమోడిటి మార్కెట్లు సాధారణంగా అడుగు ప్రశ్నలు :**

(90వ దశకంలో ప్రథమార్థంలో భారతదేశంలో ఆర్థిక ఆంక్షలు తొలగించబడ్డాయి. ఈ పరిస్థితులలో వ్యవసాయ వస్తు విక్రయాలను బలోపేతం చేయడానికి ఫ్యూచర్ ట్రేడింగ్ అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. దాని ఫలితంగా 2003 సం॥లో సకల సదుపాయాలతో కొత్తతరం ఎక్సేంజ్‌లు ఉద్భవించాయి. వాటిలో ఎమ్.సి.ఎక్స్, నవంబర్, 2003 నుంచి వ్యాపారం ప్రారంభించింది. ప్రస్తుతానికి వ్యవసాయేతర రంగాల వస్తువు విక్రయానికి చాలా కమొడిటీ ఎక్సేంజ్‌లు వచ్చాయి.

కమోడిటీ మార్కెట్ వ్యాపారాన్ని డెలివరీ మెకానిజాన్నీ మరియు ఇతర సంగతుల గురించి ప్రశ్నల జవాబుల రూపంలో ఎమ్.సి.ఎక్స్ అందిస్తుంది.

**1. కమోడిటి ఎక్సేంజ్ అనగా నేమి?**

జ. మూలధన మార్కెట్లలో స్టాక్ ఎక్సేంజ్‌ల వలె "కమోడిటి ఎక్సేంజ్", ఒక సంస్థ (లేక) ఒక కంపెనీ లేదా ఏవైనా కంపెనీల సముదాయం కమోడిటిల భవిష్యత్తు వ్యాపారాన్ని నిర్వహించడము దీనికోసం కార్పోరేటైజ్డ్, డిమ్యూచువలైజ్డ్ వాతావరణంలో కొత్త తరం జాతీయస్థాయి ఎక్సేంజ్‌లను ప్రారంభించాయి. భారత జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన కమోడిటి ఎక్సేంజ్‌లు మూడు మరియు '22' ప్రాంతీయ స్థాయిలలో ఎక్సేంజ్‌లు కలవు. జాతీయస్థాయి ఎక్సేంజ్‌లు 1) మల్టీ కమోడిటి ఎక్సేంజ్, 2) నేషనల్ ఎక్సేంజ్ మరియు డెరివేటివ్స్ ఎక్సేంజ్ ఆఫ్ ఇండియా, 3) నేషనల్ మల్టీ కమోడిటి ఎక్సేంజ్.

**2. కమోడిటి అనగా నేమి?**

జ. ఒక వస్తువుకు వ్యాపారం విలవ కలిగి ఉండి ఆ వస్తువు కొనుగోలుకు (కొనడానికి) విక్రయానికి (అమ్మడానికి) మరియు వినియోగించడానికి పనికి వస్తే దానిని కమోడిటి అంటారు. సాధారణంగా ప్రాథమిక దశనుండి వచ్చిన వస్తువులను నిర్మించిన వస్తువులను ఈ ఎక్సేంజ్‌లు వ్యాపారం చేస్తాయి. భారతదేశంలో విలువైన లోహాలు, ఇనుము, మరియు ఇనుపేతర లోహాలు, పప్పు ధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు, తోట పంటలు (ప్లాంటేషన్ క్రాప్స్) మరియు చక్కెర ఇతర సున్నిత కమోడిటిస్ ఉంటాయి.

**3. కమోడిటి మార్కెట్‌లో ఏ తరగతులవారు పాల్గొంటారు?**

జ. కమోడిటి మార్కెట్లలో పాల్గొనేవారు. హెడ్జర్స్, ఆర్బిట్రేజర్స్ మరియు సెక్యులేటర్స్ అంటే తయారీదారులు, వ్యాపారస్థులు, రైతులు, ఎగుమతిదారులు, మరియు పెట్టుబడిదారులు పాల్గొంటారు.

**4. కమోడిటి ఎక్స్చేంజ్‌లలో ఏవిధంగా వ్యాపారాన్ని నిర్వహిస్తారు?**

జ. కమోడిటి ఎక్స్చేంజ్‌లలో స్టాక్ మార్కెట్లవలె ఆన్‌లైనింగ్, ట్రేడింగ్ పద్ధతిని ఉపయోగిస్తారు. ఇది ఒక ఆదేశంతో, పారదర్శకత కలిగిన వ్యాపారవేదిక ఇంటర్ నెట్ ద్వారా ఇది వేర్వేరు ప్రవేశదారులకు చేరగలిగే, వి.ఎస్.ఎ.టి. మరియు, భారత దేశమంతటా విస్తరించిన వి.ఎస్.ఎ.టి. మరియు లీజ్డ్ లైన్ మోడ్స్‌ను నిర్వహించు వ్యక్తులకు లేదా ఉపమద్య దళారులకు (సబ్-బ్రోకర్) చేరగలిగేది.

**5. ఫ్యూచర్ కాంట్రాక్ట్ అనగానేమి?**

జ. ఫ్యూచర్ కాంట్రాక్ట్ అనగా ఇరువురు వ్యక్తులు భవిష్యత్తులో ఒక వస్తువును నిర్ధేశించిన పరిమాణంలో నాణ్యతలలో నిర్ధేశించిన ధరకు అమ్మకానికి కానీ, కొనడానికి గానీ కుదిరిన ఒప్పందం. ఇది నియంత్రిత కమోడిటి ఎక్స్చేంజ్‌లలో జరిగే క్లిష్టమైన వ్యాపారం.

**6. స్పాట్ మార్కెట్‌కు, ఫ్యూచర్ మార్కెట్‌కు గల భేదమేమి?**

జ. స్పాట్ మార్కెట్ నందు అమ్మడానికి / కొనడానికి గాని వస్తువులను తెచ్చి బేర-సారాల ద్వారా వస్తువు విలువను నిర్ణయించి, వస్తువు నగదు, వస్తువుల మార్పిడి జరుగుతుంది. కానీ ఫ్యూచర్ మార్కెట్‌లలో వస్తువులు అమ్మడంగానీ, కొనడం గానీ వస్తువులు లేకనే జరుగుతుంది. ఫ్యూచర్ మార్కెట్‌లలో వ్యాపారస్థులు నియంత్రిత కమోడిటీ ఎక్స్చేంజిల ద్వారా కాంట్రాక్ట్ అగ్రిమెంట్లలో వస్తువుల యొక్క నాణ్యత పరిమాణం మరియు ఏవిధంగా వస్తువును ఇవ్వడం గురించి కుదుర్చుకుంటారు.

**7. హెడ్జింగ్ అనగానేమి?**

జ. ఫ్యూచర్ లేదా ఆప్షన్స్ మార్కెట్లలో, ప్రస్తుతం జరుగుతున్న సాధారణ మార్కెట్‌కు



వ్యతిరేకమైన స్థానాన్ని, తీసుకోవడాన్ని హెడ్జింగ్ అంటారు.

ఇది ధరలలో జరుగు అనూహ్యమైన మార్పులను తగ్గించడానికి లేదా ఇబ్బందులను అదుపులో ఉంచుతుంది. దీని వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా ఒక వ్యాపారంలో జరిగిన నష్టాన్ని మరియొక వ్యాపారంలో వచ్చే లాభంలో పూర్తిచేయుట.

**8. స్పెక్యులేటర్ అనగా ఎవరు ?**

జ. స్పెక్యులేటర్ ఎవరు అనగా ఫ్యూచర్స్ ధర చలనాన్ని చూసి లాభం వస్తుందన్న ఆశతో ఈ వ్యాపారంలో అదుగిడినవారు. వీరు హెడ్జర్స్ వద్ద అనుకున్న ఇబ్బందిని (రిస్క్) స్వీకరిస్తారు. మార్కెట్‌కు కావాల్సిన పారదర్శకతను వీరు అందిస్తారు.

**9. కమోడిటి మార్కెట్‌లో, ఆర్బిట్రేజ్ అనగానేమి?**

జ. రెండు వేరు వేరు మార్కెట్లలో ఏర్పడిన ధరలలోని భేదముతో వస్తువుల క్రయ విక్రయాల ద్వారా లాభాన్ని ఆర్జించడానికి ప్రవేశించడాన్ని ఆర్బిట్రేడ్ అంటారు. రెండు వేరు వేరు ప్రాంతాలలో నెలకొన్న సప్లయ్, డిమాండ్లలో ఏర్పడిన ధరలలోని భేదము వల్ల ఆర్బట్రేజ్ పరిస్థితి ఏర్పడుతుంది.

**10. వేర్ హౌస్ రశీదులనగా నేమి ?**

జ. గిడ్డంగులలో నిల్వ వుంచిన వస్తువును ఆధారంగా ఆ గిడ్డంగులు విడుదల చేసే పత్రాలను గిడ్డంగు రశీదు లేదా వేర్‌హౌస్ రిసిట్ అంటారు. ఈ పత్రాలు ఇంకొకరికి అప్పజెప్పడం వస్తువులను ఉంచిన వ్యక్తి కానీ, లేదా రశీదు కలిగిన వ్యక్తిగాని వచ్చి రశీదు చూసి వస్తువులను అడిగే హక్కు ఉంటుంది.

**11. భవిష్యత్తు వ్యాపారము (ఫ్యూచర్ ట్రేడింగ్) వలన కలుగు లాభాలేవి ?**

జ. కమోడిటి ఫ్యూచర్స్ వల్ల కలుగు అత్యుత్తమ ప్రయోజనములు ధర, రిస్క్ నిర్వహణ మరియు ఉత్తమ ధర ఆవిష్కారము, రైతులు వారికి ఇష్టం లేని ధరలను వ్యతిరేకించి మరియు కావలసిన పంటను ఎన్ను కోవడానికి వీలవుతుంది. వ్యాపారవేత్తలు నష్టం కలిగించే ధరలను తొలగించుకోవచ్చు. తయారీదారులు తమ ముడి పదార్థపు విలువను నియంత్రించి పెట్టుబడి విలువను తగ్గించవచ్చు. అంతర్జాతీయ వ్యాపార

వేత్తలు వాటి విలువలను నియంత్రించవచ్చు.

**12. భారతదేశంలో కమోడిటి ఫ్యూచర్ నియంత్రించే వ్యవస్థ ?**

జ. భారత ప్రభుత్వం ఫార్వర్డ్ కాంట్రాక్ట్స్ (రెగ్యులేషన్) యాక్ట్ 1952 చట్టం కింద కమోడిటి ఎక్స్చేంజిలను నియంత్రిస్తుంది. ఈ సంస్థ ఫార్వర్డ్ మార్కెట్ కమీషన్ (ఇ.ఎమ్.ఎన్.సి) ముంబాయిలో కలదు. ఇది కేంద్ర ప్రభుత్వంలోని కన్స్యూమర్స్ అఫైర్స్ ఫుడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది.

**13. ఈ వ్యాపార రంగంలో రాబోయే అభివృద్ధిని ఏవిధంగా ఊహిస్తావు ?**

జ. బ్యాంకులు, మ్యూచ్‌వల్ ఫండ్స్ దీనిలో పాలుపంచుకోవడం కోసం అధికారులు అనుమతికోసం ఎదురుచూస్తున్నారు. వ్యక్తిత్వ ప్రవేశ అభివృద్ధికి మరియు స్వేచ్ఛావ్యాపారం పరిచయం చేసే వ్యాపారం దీనిలో చేవచ్చును.

**14. డి మెటరియలైజేషన్ అనగానేమి ?**

జ. డి మెటీరియలైజేషన్ అనగా కమెడిటీ లేదా సెక్యూరిటీల స్వంతదారుల వద్ద ఉన్న బౌతిక స్థితినుంచి ఎలక్ట్రానిక్ మార్చె విధానం. వేర్‌హౌస్ రిసిప్ట్ కమోడిటి మార్కెట్లలో ఈ విధానానికి ఉదాహరణ!

**15. కమోడిటి ఎక్స్చేంజ్‌లు ఎవరు వ్యాపారం చేస్తారు ?**

జ. కమోడిటి ఎక్స్చేంజ్‌లలో మెంబర్‌షిప్ వ్యవస్థ స్టాక్ ఎక్స్చేంజిల వలె ఉంటుంది. మెంబర్స్ ఎక్స్చేంజీలలో వారి పేరు నమోదు చేసిన మరియు మెంబర్స్ గుర్తింపు పొందిన/అధీకృత వినియోగదారులు కమోడిటీ ఎక్స్చేంజ్‌లలో వ్యాపారం చేయవచ్చు.

**16. ఎక్స్చేంజ్‌లో ఎన్ని రకాల మెంబర్‌షిప్‌లు కలవు ?**

జ. ఎక్స్చేంజీలలో రకరకాల మెంబర్‌షిప్‌లు కలవు. ఎం.సీ.ఎక్స్. నందు ట్రేడింగ్ కమ్ క్లియరింగ్ మెంహకు (టి.సి.ఎం.), ఇన్‌స్టిట్యూట్‌ల క్లియరింగ్, ట్రేడింగ్‌కమ్ మెంబర్ (ఐటిసిఎన్) ప్రోఫెసినల్ క్లియరింగ్ నంబర్ (పి.సి.ఎమ్) ప్రస్తుతానికి 1000 మంది పైగా క్లియరింగ్ మెంబర్స్ కలరు. ఇదేవిధంగా మిగిలిన ఎక్స్చేంజ్‌లలో మెంబర్‌లు కలరు.



**17. ట్రేడింగ్ కమ్ క్లియరింగ్ మెంబర్ అనగా ఎవరు ?**

జ. ఒక వ్యక్తి సంస్థలను ఎక్స్చేంజీల అనుమతితో "టిసిఎమ్"గా వ్యాపార హక్కుతో ఎక్స్చేంజీల క్లియరింగ్ హౌస్ ద్వారా వ్యాపారము చేయవచ్చును. అంటే మెంబరు తన కోసం కాని తన తరపున అనుమతి పొందిన యూజర్స్ ఒప్పందాలు చేసుకొని వాటిని క్లియర్/సెటిల్ కాని చేసుకోవచ్చును.

**18. "ఐటిసిఎమ్" కు "టిసిఎమ్"కు మధ్యగల భేదము ఏమి ?**

జ. "ఐటిసిఎమ్" కావడానికి సంస్థ కానీ, కార్పొరేట్ కానీ కావాలి. కానీ "టిసిఎమ్" కావడానికి ఎక్కువగా వ్యక్తులు చేరుతారు. కార్పొరేట్లు కూడా చేరవచ్చు. ఇద్దరు కూడా వారి సొంతానికి కాని వారిచే గుర్తింపు పొందిన యూజర్లు కాని వ్యాపార లావాదేవీలు చేయవచ్చును. కానీ "ఐటిసిఎమ్" నెట్‌వర్క్ ద్వారా ఎక్కువ సబ్ బ్రోకర్లు, యూజర్లు కాకుండా "ఐటిసిఎమ్" ట్రేడింగ్ మెంబర్లను నియమించుకో వచ్చును. "టిసిఎమ్" లు అలా నియమించుకోలేరు. కొన్ని రకాల "ఐటిసిఎమ్"లు వారి తరపున వారు లావాదేవీలు నిర్వర్తించుకోలేరు.

ఉదా : స్టాక్ ఎక్స్చేంజ్‌లు కమొడిట్ ఎక్స్చేంజ్‌లు ట్రేడ్ సంఘాల వలె "ఐటిసిఎమ్" వారి మెంబరుల లావాదేవీలను మాత్రమే నిర్వర్తించుకోగలరు.

**19. "ఐటిసిఎమ్" గా ఎవరు కాగలరు ?**

జ. కంపెనీలు మరియు సంస్థలు. సంస్థలు అనగా కమోడిటి ఎక్స్చేంజ్‌లు స్టాక్ ఎక్స్చేంజ్‌లు వ్యాపార మరియు పారిశ్రామిక సంఘాలు సహకార సంస్థలు మరియు పెద్ద రిటైల్ నెట్‌వర్క్ స్టాక్ మరియు కమోడిటి బ్రోకర్లు "ఐడిసిమ్" లు కాగలరు.

**21. కమోడిటిస్‌లో డిమోటరియలైజేషన్ ఏవిధంగా జరుగుతుంది ?**

జ. వేర్‌హౌస్ రశీదులను డీమెటిరిలైజేషన్‌ద్వారా గోదాములలోని వస్తువులను మెంబర్లకు ఇస్తారు. దీనికోసం కమోడిటీస్ ఎక్స్చేంజ్ మెంబర్లు అందరు. మరియు అధీకృత యూజర్ల నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటర్ లిమిటెడ్ (ఎన్ఎస్‌డిఎల్) మరియు సెంట్రల్ డిపాజిటరీ సర్వీస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సిడిఎస్‌ఎల్) నందు నిల్వయుంచు వస్తు విషయాలతో డీమాట్ అకౌంటుని తీసుకొన్న వేర్‌హౌస్ రశీదులను డీమోటరలైజేషన్ ద్వారా వస్తువులను విడుదల చేస్తారు.

**22. బెసిస్ అనగానేమి ?**

జ. ఒకే వస్తువు యొక్క ప్రస్తుత ధర మరియు ఫ్యూచర్ ధరల మధ్య గల వ్యత్యాసాన్ని బేసిస్ అంటారు. కమోడిటీ మార్కెట్‌లో ప్రస్తుతము నెలకొన్న వస్తువు ధరను ఆ వస్తువు ప్రస్తు ధర అనియు ఫ్యూచర్ ధర అనగా ఏదైనా ఎక్సేంజ్‌లలో ఆ వస్తువు యొక్క భవిష్యత్తు ఒప్పందాలలో రాసిన ధరను ఫ్యూచర్ ధర అంటారు.

**23. బెసిస్ రిస్క్ అనగానేమి ?**

జ. సాధారణంగా ఒక వస్తువు యొక్క ప్రస్తుత ధర మరియు భవిష్యత్తుధర ఆ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ యొక్క కాలములో మారదు. బేసిస్‌లో ఏర్పడు ఈవిధమైన అనిశ్చితిని బెసిస్ రిస్క్ అంటారు.

**24. ఒక కమోడిటి కాస్ట్ ఆఫ్ క్యారిలో ఏమేమి ఉంటాయి ?**

జ. ఒక వస్తువు యొక్క కాస్ట్ ఆఫ్ క్యారి అనగా వడ్డీ ఇన్సురెన్స్ నిల్వ ఖర్చులు మరియు ఇతర చిన్న చినన ఖర్చుల మొత్తం సాధారణంగా ఒక వస్తువు ఫ్యూచర్స్ ధర అనగా వస్తువు ప్రస్తుత ధర కాస్ట్ ఆఫ్ క్యారీల మొత్తం.

**25. ఫ్యూచర్ కాంట్రాక్ట్ విలువకు గడువు తేదీని ఏమి జరుగుతుంది ?**

జ. మెచ్యూరిటీ తేదీని ఫ్యూచర్స్ కాంట్రాక్ట్‌లోని వస్తువు ఫ్యూచర్స్ ధరకు ఆ వస్తువు యొక్క ప్రస్తు ధరలో ఏకమౌతుంది.

**26. కాంటాంగో అంటే ఏమిటి ?**

జ. సాధారణ మార్కెట్ పరిస్థితులలో ఫ్యూచర్స్ ధరను ప్రస్తుత ధర కన్న ఎక్కువగా నిర్ణయిస్తారు. ఈ పరిస్థితిని కాంటాంగో అంటారు. ఇక్కడ బెసిస్ ఋణస్థితిలో ఉంటుంది.

**27. బ్యాక్‌వార్డేషన్ అనగానేమి ?**

జ. బ్యాక్‌వార్డేషన్ అనగా ఎప్పుడు ఒక వస్తువు యొక్క ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ ధర ప్రస్తుత ధర కన్నా తక్కువ ఉన్నప్పుడు ఏర్పడుతుంది. ఒక వస్తువు ప్రస్తుత మార్కెట్‌లో కొరతగా ఉన్నప్పుడు ఫ్యూచర్స్ మార్కెట్‌లో ఆ వస్తువు విరివిగా లభ్యమౌతుంది అనే పరిస్థితిలో ఏర్పడుతుంది.



**28. కమోడిటి ఫ్యూచర్స్‌కి సంబంధించి మార్జిన్ మనీ అంటే ఏమిటి?**

జ. మెంబర్లు, ఎక్సేంజీలకు వీరి వ్యాపార లావాదేవీల కోసము కట్టే సెక్యూరిటీ డిపాజిట్టును మార్జిన్ మనీ అంటారు. ఇదే విధంగా క్లయింట్స్ మెంబర్ల దగ్గరకు ఎక్సేంజీలకు కట్టే దానికోసం మెంబర్ల దగ్గర ఉంటే మొత్తాన్ని కూడా అంటారు.

**29. మార్జిన్స్ తీసుకోవడం వల్ల లాభమేమి?**

జ. ఎఫ్.ఎమ్.సి. మార్కెట్‌ను నియంత్రించడం కోసం, అంటే రిస్క్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా మెంబర్లుగాని, క్లయింట్స్ కానీ వారి వ్యాపార విధిలో తప్పులు జరగకుండా తప్పించడం కోసం ఎక్సేంజ్‌లో మార్జిన్ మనీని తీసుకుంటున్నాయి.

**30. ఇనీషియల్ మార్జిన్ అనగానేమి ?**

జ. ఇనీషియల్ మార్జిన్ అన్నది కాంట్రాక్ట్‌లో కనీస శాతాన్ని మెంబర్లు క్లయింట్స్ కాని వారి కొత్త ఒప్పందాలు మొదలు పెట్టడానికి కట్టవలసిన కనీస మొత్తం.

**31. డెలివరీ పీరియడ్ మార్జిన్ అంటే ఏమిటి ?**

జ. ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ చివరి దశలో ఎక్సేంజ్ విధించే అదనపు మార్జిన్‌ను డెలివరీ పీరియడ్ మార్జిన్ అంటారు. ఇది అమ్మకం/కొన్న దశలో మిగిలిన మొత్తాలు రెండింటిపైనా వర్తిస్తుంది.

**32. మార్కెట్ అంటే ఏమిటి?**

జ. ప్రతి వ్యాపార దినం చివరిలో ట్రేడర్/క్లయింట్ యొక్క మార్జిన్ అకౌంటులో లాభం/నష్టం లను జమచేస్తారు. ధరలోని మార్పులు ప్రతి వ్యాపార దినం చివరకు, అంతకు ముందు రోజు చివరి ధరకు మధ్యగల భేదం లాభం/నష్టాన్ని చూపిస్తుంది. ఈ విధమైన ధరలో మార్పులను ప్రతిదినం మార్చిన అకౌంటుకు కలుపుతారు. ఈ విధానాన్ని మార్కింగ్ టూ మార్కెట్ (ఎమ్‌టిఎమ్) అంటారు.

**33. ఓపెన్ పొజిషన్‌లో ఉన్న ఫ్యూచర్స్ కంట్రాక్ట్‌ను గడువు తేదీ లోపల తీసుకోకపోతే ఏమి జరుగుతుంది ?**

జ. ఏ ఫ్యూచర్ కాంట్రాక్ట్‌నైనా కాంట్రాక్ట్ చివరి తేదీ వరకు ఉంచితే దానిలాంగ్/షార్ట్

పొజిషన్ ప్రకారం, ఆ వ్యాపారస్థులు ఆ వస్తువులను తీసుకోవడం/ఇవ్వడం కానీ చేయాలి. ఇది కాంట్రాక్ట్‌లో చెప్పిన విధంగా జరుగుతుంది.

**34. కమోడిటి మార్కెట్‌లో క్లియరింగ్ హౌస్ ఏమి చేస్తుంది?**

జ. డెలివరీ, సెటిల్‌మెంట్, మార్జిన్స్ మరియు సెటిల్‌మెంటు గ్యారంటీ ఫండ్‌లను ఎక్స్ఛేంజియొక్కక్లియరింగ్ హౌస్ నిర్వర్తిస్తుంది. క్లియరింగ్ హౌస్‌ను మెంబర్లు కట్టిన మార్జిన్‌కు పే-ఇన్ మరియు పే-అవుట్‌ను ప్రతిదినము చూస్తూ, డెలివరీ, సెటిల్‌మెంట్ విధానాలను సరిచూస్తుంది.

**35. ఎక్స్ఛేంజిలో వ్యాపారాలు ఎలా జరుగుతాయి?**

జ. ఎక్స్ఛేంజ్‌లలోని ప్రతివ్యాపారం, ఇనిషియల్ మార్జిన్ సహాయంలో నడుస్తుంది. ఇంకా మిగిలిన మొత్తాలని ఆయా మెంబర్ల సెటిల్‌మెంట్ అకౌంటుకు జమ/ఖర్చుని చేస్తుంది. చెల్లింపులను క్లియరింగ్ బ్యాంక్‌ల ద్వారా ఎలక్ట్రానికల్‌గా జరుపుతుంది.

**36. టెండరు పిరియడు అనగానేమి?**

జ. కాంట్రాక్ట్‌లోని గడువు తేదీకి ముందున్న కొన్ని రోజులని టెండర్ పిరియడు అంటారు. ఇది మెంబర్లు వస్తువులను తీసుకోవడానికి గానీ, ఇవ్వడానికి గానీ అనుగుణంగా ఉంచారు.

**37. డ్యూ డేట్ ధర అనగానేమి?**

జ. ఒక కాంట్రాక్ట్ దాని గడువు తేదీని చెల్లించవలసిన మొత్తాన్ని డ్యూ రేటు అంటారు. సాధారణంగా ఇది ఏక్స్ఛేంజ్ తెలిపిన విధంగా గడువు తేదీకి చివరి కొన్ని రోజుల సరాసరీ స్పాట్ ధర అవుతుంది.

**38. కాంట్రాక్ట్ చివరి దశలో డెలివరీ తీసుకోకపోతే ఏమి జరుగుతుంది?**

జ. కాంట్రాక్ట్ పిరియడు చివరికి, కాంట్రాక్ట్‌ను అతిక్రమించే కాట్రాక్ట్‌లో చెప్పిన విధంగా కొంతశాతం ఫెనాల్టీని విధిస్తుంది.



**39. స్ప్రెడ్ అనగానేమి ?**

జ. ఒక వస్తువుకు సంబంధించిన ఫ్యూచర్స్ కాంట్రాక్ట్‌ల ధరల మధ్య గల భేదాన్ని స్ప్రెడ్ అంటారు. ఫ్యూచర్స్ మార్కెట్ నార్మల్, మార్కెట్ లేదా ఇన్‌వార్టెట్ మార్కెట్ కి వచ్చును. దూరపు నెల ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ ధర, దగ్గర నెల ధరకన్నా ఎక్కువ ఉంటే దానిని నార్మల్ మార్కెట్ అని, తక్కువ ఉంటే దానిని ఇన్‌వర్టెట్ మార్కెట్ అని అంటారు.

**40. ఇంట్రాకమోడిటి స్ప్రెడ్‌కి ఇంటర్ కమోడిటి స్ప్రెడ్‌కి గల భేదమేమి ?**

జ. ఒక వస్తువు యొక్క వేరు వేరు గడువు తేదీలు గల రెండు ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ ధరల మధ్యగల భేదాన్ని ఇంట్రాకమోడిటిస్ప్రెడ్ అంటారు. రెండు వేర్వేరు వేర్వేరు వస్తువులు ఒకే గడువు తేదీ కలిగిన రెండు ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ ధరల మధ్యగల భేదాన్ని ఇంటర్ కమోడిట్ స్ప్రెడ్ అంటారు.

**41. క్యాష్ అండ్ క్యారీ ఆర్బిట్రెజ్ అనగానేమి?**

జ. క్యాష్ అండ్ క్యారీ ఆర్బిట్రెజ్ అనగా అప్పుతెచ్చిన విధులలో వస్తువులను కొని దానిని ఫ్యూచర్స్ కాంట్రాక్ట్‌లో అర్ధడు. కాంట్రాక్టు గడువు ముగిసిన తరువాత వస్తువులను ఇవ్వడం జరుగుతుంది.

**42. క్యాష్ అండ్ క్యారీ ఆర్బిట్రెజ్ అవకాశము ఎప్పుడు వస్తుంది ?**

జ. ఒక వస్తువు యొక్క ఫ్యూచర్స్ ధర, ఆ వస్తువు స్పాట్ ధర మరియు కాస్ట్ ఆఫ్ క్యారీ కన్నా ఎక్కువగా ఉన్నప్పుడు క్యాష్ అండ్ క్యారీ ఆర్బిట్రేజ్ అవకాశం ఏర్పడుతుంది.

**43. రివర్స్ క్యాష్ అండ్ క్యారీ ఆర్బిట్రెజ్ అనగానేమి ?**

జ. రివర్స్ క్యాష్ అండ్ క్యారీ ఆర్బిట్రేజ్ అంటే వస్తువులను అమ్మివచ్చిన డబ్బులో అదే పరిమాణంను ఫ్యూచర్స్ మార్నలో కొనడము.

**44. రివర్స్ క్యాష్ అండ్ క్యారీ ఎప్పుడు ఏర్పడుతుంది ?**

జ. ఒక వస్తువు యొక్క ఫ్యూచర్స్ ధర ఆ వస్తువు యొక్క ప్రస్తుత ధరకన్నా తక్కువ ఉంటే రివర్స్ క్యాష్ అండ్ క్యారీ ఆర్బిట్రేజ్ అవకాశం వస్తుంది.

**45. రోలింగ్ ఓవర్ హెడ్స్ పొజిషన్ అంటే ఏమిటి?**

జ. ఒక వస్తువు యొక్క ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ ముగిసిన వెంటనే మరియొక ఫ్యూచర్స్ కంట్రాక్ట్ ఇంకో గడువు తేదీకి తీసుకురావడాన్ని రోలింగ్ ఓవర్ ఆఫ్ హెర్ట్ పొజిషన్ అంటారు.

**46. క్యాలెండర్ స్ప్రెడ్ అనగానేమి?**

జ. ఒక వస్తువు యొక్క రెండు వ్యతిరేకమైన ఫ్యూచర్స్ కాంట్రాక్ట్‌లను వేరు వేరు గడువు తేదీలలో తీసుకోవడాన్ని క్యాలెండర్ స్ప్రెడ్ అంటారు. దీనినే ఇంట్రాక్‌మెడిట్‌స్ప్రెడ్ అంటారు.

**47. కమోడిటి మార్కెట్టులో ప్రైస్ వోల్టాలిటి అనగానేమి?**

జ. ఒక వస్తువు యొక్క ధరల చలనాన్ని కాని మార్పులని కాని కొలవడాన్ని "ప్రైస్ వోల్టాలిటి" అంటారు. ఒక వస్తువుకానీ, పెట్టుబడికానీ ఒక ఎక్స్‌పోజర్‌వల్ల వచ్చు లాభ నష్టాల్లో వచ్చు ఆ నిశ్చితను కొలవడాన్ని వోల్టాలిట్ అంటారు.

**48. ప్రైస్ వోల్టాలిటీ ఎందుకు ఏర్పడుతుంది?**

జ. ఒక వస్తువు యొక్క డిమాండ్, సప్లైలలోని మార్పుల వల్ల ప్రైస్ వోల్టాలిటీ ఏర్పడుతుంది.

## రిస్క్ మేనేజ్‌మెంట్

**1. రిస్క్ అనగానేమి?**

జ. ఒక వస్తువుయొక్క ధరలో ఏర్పడు ఒడిదుడుకులవల్ల వచ్చు రాబడులలో ఏర్పడు అనిశ్చితిని రిస్క్ అంటారు.

**2. ప్రైస్ రిస్క్ మేనేజ్‌మెంట్ అనగానేమి?**

జ. ఒక వస్తువు యొక్క ధరలో సహజ సిద్ధంగా ఏర్పడు ధరల రిస్క్‌ని వివిధ ఫైనాన్సియల్ ఇన్‌స్ట్రుమెంట్స్ ద్వారా అదుపు చేసే విధానాన్ని ప్రైస్‌రిస్క్ మేనేజ్‌మెంట్ అంటారు.



**3. ప్రైస్ రిస్క్ మేనేజ్‌మెంట్ అవసరం ఎప్పుడు ఏర్పడింది?**

జ. ఒక వస్తువుయొక్క వాడకం ద్వారా కానీ, సప్లయ్ దార్లుకానీ ప్రైస్‌వోల్టాలిటీ వల్ల ఏర్పడు ఆర్థిక ఇబ్బందులవల్ల, వారి లాభాలు దెబ్బతింటాయి. ముడి పదార్థాలు కానీ, తయారు చేసిన వస్తువులు కానీ వాటి ధరలలో ఏర్పడు మార్పుల వల్ల వారి లాభాలు దెబ్బతినకుండా ప్రైస్ రిస్క్ మేనేజ్‌మెంట్ సహాయం చేస్తుంది.

**4. కమోడిటీ మార్కెట్‌లో ఇంట్రస్ట్ రేట్ రిస్క్ అనగానేమి?**

జ. వడ్డీ రేటులోని మార్పుల వల్ల ఒక వస్తువు కాస్ట్ ఆఫ్ క్యారీలో ఏర్పడు మార్పును ఇంట్రస్ట్ రేట్ రిస్క్ అంటారు.

**5. కమోడిటీ మార్కెట్‌లో క్రెడిట్ లేదా కౌంటర్ పార్టీ డీఫాల్ట్ రిస్క్ అనగానేమి?**

జ. ఒక వస్తువుయొక్క కాంట్రాక్ట్‌లో ఎదుట వ్యక్తి ఒప్పందములోని వ్యాపార నిబంధనలను అంతా చెల్లింపులుకానీ వస్తువులను తీసుకోవడం కానీ ఉల్లంఘిస్తే క్రెడిట్ రిస్క్ ఏర్పడుతుంది.

**6. ఏవిధంగా ఇన్వెస్ట్‌మెంట్ పోర్ట్‌ఫోలియోను తగ్గిస్తుంది?**

జ. ఇన్వెస్ట్‌మెంట్ పోర్ట్‌ఫోలియోని, వివిధ రకాల, ఆర్థిక ప్రక్రియల మధ్య విభజించడము వల్ల వోల్టాలిటా యొక్క శక్తిని తగ్గించడములో రిస్క్ పోర్ట్‌ఫోలియోని తగ్గించవచ్చును.

**7. కమోడిటీ మార్కెట్‌లో రిస్క్ మేనేజ్‌మెంట్ కొలతలు ఎన్నిరకాలు?**

జ. 1. మినిమమ్ నెట్‌వర్క్, 2 మార్జిన్ లిమిట్స్, 3. ప్రైస్ సర్క్యుట్ ఫిల్టర్స్, 4. లిమిటింగ్ సింగిల్ ఆర్డర్.

**8. కమోడిటీ మార్కెట్లో లివరేజి అనగానేమి?**

జ. లివరేజి అనగా మార్జిన్ మల్టీప్లేయర్ నంబరు, దీనిలో కమోడిటీ ఫ్యూచర్ కాంట్రాక్ట్ నందు మార్కెట్టు విలువను తెలిసిన కమోడిట్ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్‌లు అధికముగా లివరేజ్డ్ ఇన్స్ట్రుమెంట్స్ దీనిలో సాధరణముగా కాంట్రాక్ట్‌లో మార్జిన్ 4 శాతం నుంచి 10 శాతం వరకు ఉండును. కాబట్టి కొనవలసిన కాంట్రాక్ట్ విలువ, మార్జిన్ విలువపై 10 నుంచి 25 మార్లు ఉంటుంది.

**9. బైయింగ్ హెడ్జ్ మరియు సెల్లింగ్ హెడ్జ్ అనగానేమి ?**

జ. బైయింగ్ హెడ్జ్ అనగా ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ అమ్మి, క్యాష్ మార్కెట్‌లో లాంగ్ పొజిషన్‌కు హెడ్జ్ చేయడము.

**10. హెడ్జ్ నిష్పత్తి అనగానేమి?**

జ. హెడ్జ్ నిష్పత్తి అనగా కొనదలచిన లేక అమ్మదలచిన ఫ్యూచర్స్ కాంట్రాక్ట్‌కు హెడ్జ్ చేయడానికి కావలసిన క్యాష్ మొత్తానికి ఉన్న నిష్పత్తి. క్యాష్ ప్రైస్‌లోని మార్పుకు ఫ్యూచర్స్ ప్రైసులోని మార్పుకు మధ్యగల కోఫిషయంట్ ఆఫ్ కో రిలేషన్‌ను క్యాష్ ప్రక్రియలలో స్టాండర్డ్ డివియోషన్‌ను ఫ్యూచర్ ప్రైస్ మార్పు యొక్క స్టాండర్డ్ డివియోషన్ మధ్యగల నిష్పత్తిని గుణించితే ఎడ్జ్ నిష్పత్తి వస్తుంది.

**11. ఎడ్జ్ నిష్పత్తి యొక్క ప్రాముఖ్యత ఏమిటి?**

జ. ఎడ్జ్ నిష్పతి ప్రముఖమైనది ఎందుకంటే స్పాట్‌ధర, ఫ్యూచర్స్ ధర మార్పు చెందదు. ఎడ్జ్ నిష్పత్తి సహాయంతో బేసిస్ రిస్క్‌నుంచి కాపాడుకోవచ్చు. బేసిస్ రిస్క్ అనగా స్పాట్, ఫ్యూచర్స్ మధ్యగల భేదం.

**12. రిస్క్/రిటర్న్ ట్రేడ్ అనగా నేమి?**

జ. పెట్టుబడిదారుడు గమ్యాన్ని సాధించడం కోసం అంగీకరించే రిస్క్‌లు మరియు రిటర్న్‌ల సంబంధాన్ని రిస్క్/రిటర్న్ ట్రేడ్ అంటారు.

**13. రిస్క్‌లు ఎన్ని రకాలు అవి ఏవి?**

జ. రిస్క్‌లు ప్రధానంగా రెండు రకాలు అవి 1. సిస్టమాటిక్ రిస్క్ 2. నాన్ సిస్టమాటిక్ రిస్క్. సిస్టమాటిక్ రిస్క్‌ని నాన్‌డైవర్సిఫైడ్ రిస్క్ లేక మార్కెట్ రిస్క్ అనికూడా అంటారు. మార్కెట్ మొత్తానికి మార్కెట్ రిస్క్ సాధారణము. ఇన్‌ఫ్లెషన్, జి.డి.పి.లో పెరుగుదల, వడ్డీ రేట్లు, రీసెషన్, యుద్ధాలు మొదలైనవి సిస్టమాటిక్ రిస్క్‌లో రకాలు. విభజనల ద్వారా మార్కెట్ రిస్క్‌ని తప్పించుకోలేము. అన్ సిస్టమాటిక్ రిస్క్‌ని డైవర్సిఫైబుల్ రిస్క్ అని కూడా అంటారు. ఇది ముఖ్యంగా వ్యక్తులకు లేదా వస్తువుల సమూహాలకు వర్తిస్తుంది. క్రెడిట్ లేదా డిఫాల్ట్ రిస్క్, కంట్రీ రిస్క్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ రిస్క్ వడ్డీ రేటు రిస్క్, లీగల్ రిస్క్, రాజకీయపు రిస్క్ మొదలైనవి ఇతర రకాల రిస్క్‌లు.



**14. బాగుగ విభజించిన (వెల్ డైవర్సిఫైడ్) పోర్ట్‌ఫోలియో కలిగిన ఆస్థులకు రిస్క్ ఉండదా?**

జ. లేదు వాటికి కూడా కొన్ని రకాల రిస్క్‌లు తప్పవు. బాగుగా విభజించిన పోర్టుపోలియో కలిగిన ఆస్థులకు కూడా సిస్టమాటిక్ రిస్క్ ఉంటుంది.

**15. హెడ్జింగ్ వలన కలుగు ముఖ్య ప్రయోజనం ఏమిటి?**

జ. వస్తువులకు ఉన్న ప్రైస్ రిస్క్‌ని హెడ్జింగ్ తగ్గించడం చేస్తుంది. ఇది ముడి పదార్థాల విలువను తయారి వస్తువుల విలువను నియంత్రించి లాభాలను స్థిరీకరిస్తుంది.

**16. స్ప్రెడ్ ట్రేడింగ్ అనగానేమి?**

జ. ఒక వస్తువు యొక్క రెండు రకాల మెచ్యూరిటీ కాంట్రాక్ట్స్‌ను ఒకదాని తరువాత ఒకటి తీసుకోవడానికి స్ప్రెడ్ ట్రేడింగ్ సహకరిస్తుంది. ఒక మెంబరు స్ప్రెడ్ కాంట్రాక్ట్‌లో వ్యాపారం చేస్తూ రెండు వ్యతిరేక స్థానాలను తీసుకోవచ్చును. అందు ఒకటి దగ్గర నెల కాంట్రాక్ట్ మరియొకటి దూరపు నెల కాంట్రాక్ట్. మొత్తం ఒకే స్థానం తీసుకోవడం కన్నా తక్కువ రిస్క్‌తో కూడుకున్నది.

**17. ఫారిన్ ఎక్స్ఛేంజ్ రిస్క్ అనగా నేమి?**

జ. అంతర్జాతీయ మార్కెట్‌లో మారకపు విలువలో ఏర్పడు మార్పుల వల్ల వస్తువు ధరలో ఏర్పడు మార్పులను ఫారిన్ ఎక్స్ఛేంజ్ రిస్క్ అంటారు.

**18. కమోడిటీ మార్కెట్‌లో బేసిస్ అనగానేమి?**

జ. ఒకే వస్తువు యొక్క స్పాట్ మరియు ఫ్యూచర్ ధరల మధ్య గల భేదాన్ని బేసిస్ అంటారు. స్పాట్ ధర అనగా మార్కెట్‌లో వస్తువుకు ఉన్న ప్రస్తుత ధర మరియు ఫ్యూచర్ ధర అనగా ఎక్స్ఛేంజీలో ఏర్పడిన ఫ్యూచర్ కాంట్రాక్ట్‌లో గల ధర.

**19. బేసిస్ ఎప్పుడు ఋణాత్మకము లేక ధనాత్మకము అవుతుంది?**

జ. ఒక వస్తువుయొక్క ప్రస్తుత ధర, ఫ్యూచర్స్ ధర కన్నా తక్కువ ఉన్నప్పుడు బేసిస్ ఋణాత్మకము, ఎక్కువ ఉన్నప్పుడు ధనాత్మకము అవుతుంది.

**20. ఎప్పుడు బేసిస్ శక్తివంతము అవుతుందని చెప్పగలము?**

జ. ఒక వస్తువుయొక్క ప్రస్తుత ధర, ఫ్యూచర్ ధరకన్నా పెరుగుతున్నప్పుడు బేసిస్ శక్తివంతమవుతుంది.

**21. ఎప్పుడు బేసిస్ బలహీనమవుతుందని చెప్పగలము?**

జ. ఒక వస్తువుయొక్క ఫ్యూచర్స్ ధర, ప్రస్తుతము ధరకన్నా ఎక్కువగా పెరుగుతున్నప్పుడు బేసిస్ బలహీనమవుతుంది.

**22. ఎప్పుడు బేసిస్ దగ్గర అవుతుందని చెప్పగలము?**

జ. ఒక వస్తువుయొక్క ప్రస్తుత మరియు ఫ్యూచర్స్ ధరల యొక్క పరమ భేదము తగ్గుతున్నప్పుడు బేసిస్ దగ్గర అవుతుందని చెప్పగలము.

**23. ఎప్పుడు బేసిస్ విశాలమవుతుందని చెప్పగలము?**

జ. ఒక వస్తువుయొక్క ప్రస్తుత మరియు ఫ్యూచర్స్ మధ్య పరమ భేదము ఎక్కువ అవుతున్నప్పుడు బేసిస్ విశాలమవుతుందని చెప్పగలము.

**24. మార్కెట్‌లోనికి వస్తువుల సరఫరా తగ్గుతున్నప్పుడు బేసిస్‌కు ఏమి అవుతుంది?**

జ. మార్కెట్టులోనికి వస్తువుల సరఫరా తగ్గుతున్నప్పుడు ప్రస్తుత ధర ఫ్యూచర్స్ ధరకన్నా పెరుగుతుంది. అంటే బేసిస్ శక్తివంతమవుతుంది.

**25. మార్కెట్‌లోనికి వస్తు సరఫరా పెరిగి డిమాండ్ సరఫరా సాధారణ స్థితికి చేరినప్పుడు బేసిస్‌కి ఏమి జరుగుతుంది?**

జ. ఒక వస్తువుయొక్క డిమాండ్ సప్లై పరిస్థితి మెరుగుపడినప్పుడు ప్రస్తుత ధర స్థిరీకరించబడి బేసిస్ బలహీనమవుతుంది.

**26. మార్కెట్‌లోని వస్తు సరఫరా అధికమైనప్పుడు బేసిస్ ఏమి అవుతుంది?**

జ. మార్కెట్‌లోనికి వస్తు సరఫరా అధికమైనప్పుడు ప్రస్తుత ధర ఫ్యూచర్ ధర కన్నా తక్కువ అవుతుంది. అంటే బేసిస్ బలహీనమవుతుంది.

**27. ఫ్యూచర్స్ ధర ప్రస్తుత ధరలో కన్వర్జ్ అయినప్పుడు ఏమి జరుగుతుంది?**

జ. ఒక వస్తువు యొక్క ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ గడువలు తేదీని సమీపిస్తున్నప్పుడు



ఫ్యూచర్స్ ధర ఆ వస్తువు ప్రస్తుత ధరతో కన్వర్జ్ అవుతుంది. దీనినే ఫ్యూచర్స్ ధర ప్రస్తుత ధరవైపు కన్వర్జ్ అవుతుంది అంటాము.

**28. కొంటాగో మార్కెట్‌లో బేసిస్ దగ్గర అవుతున్నప్పుడు ఎవరు లాభపడతారు?**

జ. కొంటాంగో మార్కెట్‌లో ఫ్యూచర్స్ ధర ప్రస్తుత ధరకన్నా ఎక్కువగా ఉన్నప్పుడు షార్ట్ ఎడ్జర్ (ఫ్యూచర్స్ అమ్మి వస్తువులను కొనువాడు) లాభపడతాడు.

**29. కొంటాంగో మార్కెట్‌లో బేసిస్ విశాలమవుతున్నప్పుడు ఎవరు లాభపడతారు?**

జ. కొంటాంగో మార్కెట్‌లో బేసిస్ విశాలమవుతున్నప్పుడు లాంగ్ ఎడ్జర్ లాభపడతారు.

**30. బ్యాక్‌వార్డేషన్ మార్కెట్‌లో బేసిస్ దగ్గరైనప్పుడు ఎవరు లాభపడతారు?**

జ. బ్యాక్‌వర్డేషన్ మార్కెట్‌లో బేసిస్ దగ్గరైనప్పుడు ప్రస్తుత ధర ఫ్యూచర్స్ ధరకన్నా ఎక్కువ కావడం వల్ల లాంగ్ హెడ్జర్ లాభపడతారు.

**31. బ్యాక్‌వార్డేషన్ మార్కెట్‌లో బేసిస్ విశాలమైనప్పుడు ఎవరు లాభపడతారు?**

జ. బ్యాక్‌వార్డేషన్ మార్కెట్‌లో బేసిస్ చాలా విశాలమైనప్పుడు షార్ట్ హెడ్జర్ లాభపడతారు.

**32. పిరమిడ్డింగ్ అనగానేమి?**

జ. అధికముగా కాంట్రాక్టులను మార్కు టూ మార్కెట్‌లో కొని ఓపన్ పొజిషన్‌తో లాభాలను ఆర్జించడాన్ని పిరమిడ్డింగ్ అంటారు. ఇది ఒక స్పెక్యులేటివ్ స్ట్రాటేజ్.

## ఎమ్.సి.ఎక్స్. ట్రేడర్ వర్క్ స్టేషన్

**1. ఎమ్.సి.ఎక్స్. ట్రేడర్ వర్క్ స్టేషన్‌లో ఎన్ని రకాల ఆర్డర్లు ఇచ్చినారు?**

జ. ఎమ్.సి.ఎక్స్. ట్రేడర్ వర్క్ స్టేషన్‌లో ఇచ్చిన ఆర్డర్లు ధరకు సంబంధించిన నియమాలపైన లేక కాలమున సంబంధించిన నియమాలపైనా లేదా రెండింటి పైనా ఉంటాయి. ధరకు సంబంధించిన ఆర్డర్‌లు–1. లిమిట్ ఆర్డర్‌లు, మార్కెట్ ఆర్డర్‌లు, స్టాక్ లాస్ ఆర్డర్‌లు. 2. కాలమునకు సంబంధించిన ఆర్డర్‌లు డే ఆర్డర్‌లు, గుడ్ టిల్‌డేట్ ఆర్డర్‌లు, గుడ్ టిల్ క్యాన్సిల్ ఆర్డర్‌లు, ఇమ్మిడియేట్ లేక క్యాన్సిల్ ఆర్డర్‌లు.

**2. ట్రేడింగ్ సిస్టమ్ ద్వారా ఏవిధంగా ఆర్డర్‌లు పెట్టవచ్చును?**

జ. ట్రేడింగ్ సిస్టమ్‌లో బెస్ట్ బై ఆర్డర్ (ఎక్కువ బిట్ ధర) ను బెస్ట్ సెల్ ఆర్డర్ (తక్కువ ఆఫర్ ధర) ప్రైస్ టైమ్ ప్రియారిటీ బేసిస్ పైన సరిచేస్తాము.

**3. లిమిట్ ఆర్డర్‌కు మార్కెట్ ఆర్డర్‌కు మధ్య భేదము ఏమి?**

